WWW.JANODAYA.COM

# జనోదయ

కరీంనగర్ మంగళవారం 20.01.2026 సంపుటి:03 సంచిక:49 పేజీలు:08 వెల : 05
Karimnagar Tuesday 20.01.2026 Volume : 03 Issue : 49 Pages : 08 Cost : 05

తెలుగు దినపత్రిక

## మున్సిపల్ పోరు.. జీవన్ వర్సెస్ సంజయ్!


06

## ఇంకెంతమంది మంత్రులను బతిమిలాడాలి?

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో జాప్యం చేస్తున్నారన్న కేటీఆర్

**క్లస్టర్ కోసం పదేళ్లుగా పోరాడుతున్నామని వెల్లడి**

తెలంగాణ వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల గుండెకాయ లాంటిదన్న కేటీఆర్



**హైదరాబాద్, (జనోదయ):** సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం మరియు వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కి అత్యంత ఘాటుగా లేఖ రాశారు. సిరిసిల్లలో 'మెగా పవర్ లూమ్ క్లస్టర్' ఏర్పాటు చేయాలనే డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా దీనిపై తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని కేటీఆర్ గుర్తుచేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, సిరిసిల్ల శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖ మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు మరియు అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. సిరిసిల్ల క్లస్టర్ ఏర్పాటు కోసం గత పదేళ్లలో సుమారు పదిసార్లు కేంద్ర మంత్రులను స్వయంగా కలిసి మెగా పవర్ లూం క్లస్టర్ కోసం నివేదికలు, వినతులు ఇచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. అరుణ్ జైట్లీ, స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం, CPCDS నిబంధనల

..మిగతా 3లో




# ప్రశాంత్ కిశోర్, కవిత చేతుల్లో బీఆర్ఎస్ గుట్టు!..

**ఆసక్తిని రేపుతున్న తెలంగాణ రాజకీయాలు**

**వరుస ఎన్నికలు, కొత్త పార్టీల హడావుడితో హాట్ హాట్‌గా**

**రాబోయే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా ప్రధాన పార్టీల అస్త్రాలు**

**బీఆర్ఎస్‌తో తెగతెంపులు చేసుకున్న కల్వకుంట్ల కవిత**

**వచ్చే ఉగాది నాటికి రాజకీయ పార్టీని అనౌన్స్ చేసేలా కసరత్తు**

**అందుకే ప్రశాంత్ కిశోర్‌తో వరుసగా భేటీ**

**హైదరాబాద్, (జనోదయ):** తెలంగాణ రాజకీయాల్లో ఏం జరగబోతోంది? తెలంగాణ రాజకీయ పరిణామాలు రోజు రోజుకు ఆసక్తిని రేపుతున్నాయి. వరుస ఎన్నికలు, కొత్త రాజకీయ పార్టీల హడావుడితో స్టేట్ పొలిటికల్ సర్కిల్ అంతా హాట్ హాట్‌గా మారింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా ప్రధాన పార్టీలు అస్త్రాలను సిద్ధం చేసుకుంటుంటే మరో వైపు కొత్త పార్టీలు పుట్టుకురావడం ఆసక్తిని రేపుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డాటర్ కల్వకుంట్ల కవిత వ్యవహారం సంచలనంగా మారింది. బీఆర్ఎస్‌తో తెగతెంపులు చేసుకున్న ఆమె వచ్చే ఉగాది నాటికి రాజకీయ పార్టీని అనౌన్స్ చేసేలా కసరత్తు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో ఆమె ఇటీవల వరుసగా భేటీ అయ్యారనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. అయితే కేవలం పీకేతో మాత్రమే కాకుండా టీడీపీకి వ్యూహకర్తగా వ్యవహరించిన రాబిన్ శర్మతోనూ కవిత మంతనాలు జరిపారనే చర్చ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

**పీకే, కవిత చేతిలో బీఆర్ఎస్ బలాబలాలు**

ఏ మాత్రం అవకాశం దొరికినా కవిత బీఆర్ఎస్‌పై నిప్పులు చెరుగుతున్నారు. ప్రారంభంలో తన తండ్రిపై సాఫ్ట్ కార్నర్

..మిగతా 2లో

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు నోటీసు జారీ

స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేసిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

పార్టీ ఫిరాయింపులపై తీర్పును అమలు చేయలేదని ఆరోపణ

02



## మంత్రుల మెడ మీద పొలిటికల్ కత్తి వేలాడుతోందా?..

తెలంగాణ మంత్రులకు మున్సిపల్ ఎలక్షన్ టాస్క్

గెలిచి తీరాలన్న పట్టుదలగా ప్రభుత్వ పెద్దలు

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులకు బాధ్యతలు

02

మున్సిపల్ ఫలితాల ఆధారంగా మంత్రులకు గ్రేడింగ్?

అభ్యర్థి ఎంపికనుంచి గెలుపు దాకా మొత్తం మంత్రి బాధ్యతే

మున్సిపల్ ఫలితాలను బట్టే భవిష్యత్ మార్పులు, అవకాశాలు




## 2,500 మందితో వందేమాతరం ప్రదర్శన...

**వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్ ప్రత్యేక ప్రదర్శన సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి**

**దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులతో భారీ కార్యక్రమం**

**కీరవాణి కృషిని కొనియాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహణ**

**హైదరాబాద్, (జనోదయ):** ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ కోసం కీరవాణి స్వరాలు సమకూర్చడం ఒక చరిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2,500 మంది కళాకారులతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తుండడం నిజంగా అద్భుతమని బండి సంజయ్ కొనియాడారు. సంగీతం, జాతీయ స్ఫూర్తి, ప్రతిష్ఠ అన్నీ కలగలిసిన ఈ కార్యక్రమం దేశానికి

..మిగతా 2లో



## సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి..

బీఆర్ఎస్ దిమ్మెలను టీడీపీ నాయకులు కూలగొట్టాలని పిలుపునిచ్చారు

ఇరుపార్టీల మధ్య గొడవలకు రేవంత్ వ్యాఖ్యలు దారితీస్తున్నాయి

ముక్కలవుతారు అని మాట్లాడిన తలసానిపై కేసు పెట్టారు

మరి కేసీఆర్‌ను బొంద పెట్టాలని మాట్లాడిన రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. దాసోజు శ్రవణ్


02

## నాకు చాలా గర్వంగా ఉంది

**'సీ మిత్ర' సత్ఫలితాను ఇస్తుంది**

**పది రోజుల్లోనే వెయ్యి మంది బాధితులకు ఫోన్**

**200 ఫిర్యాదు డ్రాఫ్ట్‌లను సిద్ధం**

**100కు పైగా ఎఫ్ఐఆర్‌ల నమోదు**

**హైదరాబాద్ సీపీ సజ్జనార్ పోస్ట్**

02




## వ్యవసాయ మోటర్లకు సోలార్ పవర్..!

ఇంటికే విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే సోలార్ ప్రాజెక్ట్

సోలార్ ద్వారా విద్యుత్ అమ్మకం..

కుటుంబాలకు వార్షిక ఆదాయం

వ్యవసాయ మోటర్లకు సోలార్ పవర్‌తో రైతులకు డబుల్ లాభం

గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహంతో పర్యావరణానికి కూడా మేలు

03



## నీతులు చెప్పే డీజీపీ ఖాకీ బుక్ ఎక్కడకు వెళ్లింది?

**ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా? అన్న హరీశ్ రావు**

**కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై మౌనం వహిస్తున్నారని విమర్శ**

**జర్నలిస్టులు, బీఆర్ఎస్ నేతలపై మాత్రం సిట్ లు వేస్తున్నారని మండిపాటు**



**హైదరాబాద్, (జనోదయ):** కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై పోలీసులు మౌనం పాటించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తీవ్రంగా తప్పుబట్టారు. చట్టం అందరికీ సమానమని చెబుతూ నీతులు చెప్పే డీజీపీ శివధర్‌రెడ్డి ఖాకీ బుక్ ఇప్పుడు ఎక్కడికెళ్లిందని ఎద్దేవా చేశారు. "ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా?" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలంపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన ఏఐసీసీ నేత, ఎమ్మెల్యే సంపత్‌కు మార్

..మిగతా 2లో

## మేడారంలో ఆదివాసీల జీవన విధానం ఉట్టిపడేలా శిలాఫలకాలు

మేడారంలో ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా ప్రత్యేక శిలాఫలకాలు

ఆదివాసీల జీవన శైలి, సంస్కృతిని ప్రతిబింబించే గ్రానైట్ చెక్కుదల

**అధికారుల పేర్లతో పాటు గిరిజన కళా అంశాలు శాశ్వతంగా నిలువు తీయగా**

**భక్తులకు గిరిజన వారసత్వాన్ని పరిచయం చేసే కొత్త ఆధ్యాత్మిక ఆకర్షణ**

**హైదరాబాద్, (జనోదయ):** మేడారంలో సమ్మక్కసారలమ్మ ఆలయ పునర్నిర్మాణం , అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో కనిపించే ఫ్రేమ్డ్ ప్లేట్లు లేదా ప్లాస్టిక్ బోర్డుల లా కాకుండా, ఇక్కడ ఆదివాసీల

..మిగతా 2లో



# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు నోటీసు జారీ
- స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేసిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- పార్టీ ఫిరాయింపులపై తీర్పును అమలు చేయలేదని ఆరోపణ



**హైదరాబాద్, (జనోదయ):**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో గతంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్పీకర్ అమలు చేయడం లేదని ఆరోపిస్తూ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం విచారణ చేపట్టింది. మహేశ్వర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై సమాధానం ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ నోటీసులు ఇచ్చింది. అనంతరం ఈ వ్యాజ్యాన్ని ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్‌ల పిటిషన్లతో జత చేసింది. ఈ పిటిషన్లన్నింటిపైనా కలిపి ఫిబ్రవరి 6న విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.

# నాకు చాలా గర్వంగా ఉంది

- 'సీ మిత్ర' సత్ఫలితాను ఇస్తుంది
- పది రోజుల్లోనే వెయ్యి మంది బాధితులకు ఫోన్
- 200 ఫిర్యాదు డ్రాఫ్ట్‌లను సిద్ధం
- 100కు పైగా ఎఫ్ఐఆర్‌ల నమోదు
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ పోస్ట్



**హైదరాబాద్, (జనోదయ):**

సైబర్ నేర బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమం 'సీమిత్ర' సత్ఫలితాలను ఇస్తోందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఈ విధానం.. అమల్లోకి వచ్చిన కేవలం పది రోజుల్లోనే వందల మందికి భరోసానిచ్చింది. ఈ స్వల్ప వ్యవధిలో సీ మిత్ర బృందం 1000 మంది బాధితులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంది. రోజుకు సగటున 100 ఫోన్ కాల్స్ చేస్తున్నారు. బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో 200 మందికి పక్కాగా ఫిర్యాదు డ్రాఫ్ట్‌లను సిద్ధం చేసి పంపింది. వారి నుంచి సంతకం చేసిన ప్రతులు అందగానే.. ఎక్కడా జాప్యం లేకుండా 100కిపైగా ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. గంటల తరబడి స్టేషన్లలో పనిలేకుండా, నిమిషాల్లోనే వర్చువల్ పోలీసులు స్పందిస్తుండటం, ఎఫ్ఐఆర్ కాపీలు నేరుగా మొబైల్‌కే వస్తుండటంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంటి నుంచే ఫిర్యాదు.. ఫోన్‌కు ఎఫ్ఐఆర్ కాపీ**

సైబర్ నేర బాధితులు 1930 నంబరుకు లేదా జాతీయ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. ఆ వెంటనే 'సీమిత్ర' బృందం రంగంలోకి దిగుతుంది. బాధితులకు ఫోన్ చేసి వివరాలు ఆరా తీసి, ఏఐ సాంకేతికతతో లీగల్ అంశాలతో కూడిన పక్కా ఫిర్యాదు డ్రాఫ్ట్‌ను సిద్ధం చేసి వాట్సాప్ లేదా మెయిల్‌కు పంపిస్తారు. బాధితులు ఆ ఫిర్యాదును ప్రింట్ తీసుకొని, సంతకం చేసి బషీర్‌బాగ్ సైబర్ క్రైమ్ స్టేషన్‌కు కొరియర్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. ఆ కాపీ అందగానే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆ వివరాలను బాధితుల మొబైల్‌కే మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు.

సీమిత్ర సేవలను వేగంగా బాధితులకు అందించేందుకు 24 మందితో కూడిన ప్రత్యేక బృందాన్ని సైబర్ క్రైం విభాగం ఏర్పాటు చేసింది. రెండు షిఫ్ట్‌ల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ 'వర్చువల్ హెల్ప్‌డెస్క్' బాధితులకు అందుబాటులో ఉంటుంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ నేర బాధితులకు ఇబ్బందులు కలగకుండా సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమం సీమిత్రను జనవరి 9వ తేదీన నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రారంభించారు.

**పోలీసులా కాదు.. ఒక సోదరిలా!: దీక్షిత, మహిళా కానిస్టేబుల్**

సాధారణంగా మోసపోయామన్న బాధలో ఉన్నవారు పోలీస్ స్టేషన్‌కు రావాలంటేనే భయపడతారు. కానీ, మేమే స్వయంగా ఫోన్ చేసి.. 'భయపడకండి, మీకు న్యాయం చేయడానికి మేమున్నాం' అని చెప్పగానే వారి గొంతులో కనిపించే ధైర్యం వెలకట్టలేనిది. ఒకప్పుడు స్టేషన్‌కు రావాలంటే ఆలోచించే సామాన్యుడికి, పోలీసులకు మధ్య 'సీమిత్ర' ఒక బలమైన వారధిలా నిలిచింది. నేను ప్రతి రోజు 20 మంది బాధితులకు ఫోన్ చేస్తా. ఒక సోదరిలా వారి సమస్యను విని, ఇంటి నుంచే ఫిర్యాదు తీసుకుంటున్నప్పుడు బాధితులు చూపిస్తున్న కృతజ్ఞత మా బాధ్యతను మరింత పెంచుతోంది.

**భవిష్యత్తులో 'సీ-మిత్ర' బంద్ అవ్వాలన్నదే మా లక్ష్యం: పృథ్వీక, మహిళా కానిస్టేబుల్**

టెక్నాలజీని, మానవతా దృక్పథాన్ని జోడించి హైదరాబాద్ పోలీస్ సృష్టిస్తున్న ఈ 'డిజిటల్ విప్లవం'లో.. ప్రజలకు ఇంత వేగంగా సేవలందిస్తున్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది. గతంలో సైబర్ మోసం జరిగితే.. ఫిర్యాదు ఎలా రాయాలి? ఏ సెక్షన్లు వర్తిస్తాయి? అని తెలియక బాధితులు సతమతమయ్యేవారు. కానీ 'సీమిత్ర'తో ఆ ఇబ్బందులు ఇప్పుడు లేవు. బాధితుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఫోన్ చేసి వివరాలు అడగానే సానుకూలంగా స్పందించి.. అన్ని వివరాలు తెలియజేస్తున్నారు. భవిష్యత్ లో హైదరాబాద్‌లో ఒక్క సైబర్ బాధితుడు కూడా లేకుండా చేసి.. సీమిత్ర బంద్ అయ్యే విధంగా మేమంతా పనిచేస్తున్నాం.




# మంత్రుల మెడ మీద పొలిటికల్ కత్తి వేలాడుతోందా?..

- తెలంగాణ మంత్రులకు మున్సిపల్ ఎలక్షన్ టాస్క్
- గెలిచి తీరాలన్న పట్టుదలగా ప్రభుత్వ పెద్దలు
- పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులకు బాధ్యతలు
- మున్సిపల్ ఫలితాల ఆధారంగా మంత్రులకు గ్రేడింగ్?
- అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు దాకా మొత్తం మంత్రి బాధ్యతే
- మున్సిపల్ ఫలితాలను బట్టే భవిష్యత్ మార్పులు, అవకాశాలు

**హైదరాబాద్, (జనోదయ):**

తెలంగాణ మంత్రులు కొందరి మెడ మీద పొలిటికల్ కత్తి వేలాడుతోందా?.. సీఎం రేవంత్ రెడ్డి వాళ్ళకు స్పెషల్ టాస్క్ ఇచ్చారా?.. ఆ లక్ష్యాన్ని ఛేదించేదాన్ని బట్టే భవిష్యత్ అవకాశాలు, ఇతర వ్యవహారాలు ఆధారపడి ఉంటాయా?.. ఏంటా కొత్త టాస్క్?.. దాని గురించి పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతున్న చర్చ ఏంటి?.

తెలంగాణ మంత్రులకు కొత్త టాస్క్ వచ్చి పడింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు బాధ్యతలు అప్పగించారు పార్టీ పెద్దలు. పార్టీ సింబల్‌తో సంబంధం లేకున్నా... ఆ మధ్య ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జిల్లా మంత్రులతో పాటు ఇన్చార్జ్ మంత్రులు బాధ్యులుగా ఉండాలని చెప్పారు. కానీ ఈసారి మున్సిపల్ ఎలక్షన్స్ మాత్రం పొలిటికల్ సింబల్స్ మీదే జరుగుతుండటంతో... ఎట్టి పరిస్థితుల్లో ఛాన్స్ తీసుకోకూడదన్న ఉద్దేశ్యంతో సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందట అధికార పార్టీ. మండల స్థాయి నాయకుల నుంచి మంత్రుల వరకు అందర్నీ పనిలో పెట్టింది. ఎట్టి పరిస్థితుల్లో మెజారిటీ స్థానాలు గెలవాలని లక్ష్యంగా నిర్దేశించారు కాంగ్రెస్ పెద్దలు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలంటే నాయకులందరి మధ్య పని విభజన ముఖ్యమన్న నిర్ధారణకు వచ్చింది హై కమాండ్. ఆ మేరకే సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు బాధ్యతలు అప్పగించినట్టు తెలిసింది.

ముందు జిల్లా మంత్రుల సారధ్యంలో ఎలక్షన్ ప్లానింగ్ చేయాలనుకున్నా.. తర్వాత వ్యూహం మార్చేసి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా మినిస్టర్స్‌కు బాధ్యతల్ని అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్నికలు లేకపోవడంతో పూర్తి స్థాయిలో అన్ని నియోజకవర్గాలకు మంత్రులను ఫిక్స్ చేశారు సీఎం రేవంత్. మున్సిపల్ ఎన్నికల ఫలితాల ఆధారంగా మంత్రుల పని తీరును అంచనా వేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దాంట్లో భాగంగానే పార్లమెంటు నియోజకవర్గానికి ఒక మంత్రి చొప్పున బాధ్యతలను అప్పగించారట. ఇక అభ్యర్థుల ఎంపిక నుంచి మొదలుకొని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసే దాకా బాధ్యత మొత్తం సదరు మంత్రి భుజాల మీదే పెట్టారు. ఎన్నికల్లో రెబల్స్ బెడద లేకుండా... అంతర్గత సమస్యలన్నిటినీ పరిష్కరించుకుంటూ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి తీరాలనేది మంత్రులకు సీఎం చేసిన దిశానిర్దేశం. దీంతో.... మున్సిపల్ ఎన్నికల్లో ఫలితాల ఆధారంగా భవిష్యత్తు రాజకీయ పరిణామాలు, మార్పులు చేర్పులు ఉండబోతున్నాయన్న చర్చ నడుస్తోంది. ఈ లెక్క ప్రకారం చూసుకుంటే.. మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించి సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల మెడపై కత్తి పెట్టారని మాట్లాడుకుంటున్నాయి రాజకీయవర్గాలు.




# సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి..

- బీఆర్ఎస్ దిమ్మెలను టీడీపీ నాయకులు కూలగొట్టాలని పిలుపునిచ్చారు
- ఇరుపార్టీల మధ్య గొడవలకు రేవంత్ వ్యాఖ్యలు దారితీస్తున్నాయి
- ముక్కలవుతారు అని మాట్లాడిన తలసానిపై కేసు పెట్టారు
- మరి కేసీఆర్‌ను బొంద పెట్టాలని మాట్లాడిన రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. –దాసోజు శ్రవణ్



**హైదరాబాద్, (జనోదయ):**

తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన ప్రసంగాలు సాగుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌ను కలిసి ముఖ్యమంత్రిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను "100 అడుగుల భూమిలోకి తొక్కిపెట్టాలి" అని రేవంత్ రెడ్డి మాట్లాడటంపై శ్రవణ్ మండిపడ్డారు. తెలంగాణ సాధించిన నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ దౌర్జన్యమని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

నోటికి హద్దులు లేకుండా మాట్లాడుతున్న ముఖ్యమంత్రిపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీని కూల్చేస్తానని, బీఆర్ఎస్ దిమ్మెలను టీడీపి నాయకులు కూలగొట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునివ్వడం ఇరు పార్టీల మధ్య గొడవలకు దారితీస్తోందని శ్రవణ్ ఆరోపించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కూడా ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికే రేవంత్ రెడ్డి ఇటువంటి 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని ఆరోపించారు.

సికింద్రాబాద్ అస్తిత్వంపై ప్రశ్నించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసులు పెట్టినప్పుడు, మరి కేసీఆర్‌ను బొందపెడతామన్న ముఖ్యమంత్రిపై ఎందుకు కేసులు పెట్టరని శ్రవణ్ ప్రశ్నించారు. తలసానిపై ప్రయోగించిన అదే సెక్షన్లను రేవంత్ రెడ్డిపై కూడా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేస్తూ.. "ఆయన శరీరం కాంగ్రెస్‌ది, కానీ ఆత్మ మాత్రం టీడీపీది" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఓటుకు నోటు కేసుతో తెలంగాణలో టీడీపీ పతనానికి రేవంత్ రెడ్డే బీజం వేశారని, ఇప్పుడు బీజేపీటీడీపితో చీకటి రాజకీయాలు చేస్తూ తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. 1200 మంది అమరుల బలిదానాలకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేడు తెలంగాణ ఉద్యమకారులను అవమానించడం తగదని హెచ్చరించారు.

# నీతులు చెప్పే డీజీపీ ఖాకీ బుక్ ఎక్కడకు వెళ్లింది?

**మొదటిపేజీ తరువాయి**

కాంట్రాక్టర్లను రూ.8 కోట్లు ఇవ్వాలని బెదిరించాడని ఆరోపించారు. ఈ వ్యవహారంలో స్వయంగా బాధిత కాంట్రాక్టరే ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈ కేసులో సిట్ ఎందుకు వేయలేదని నిలదీశారు. జర్నలిస్టులు, బీఆర్ఎస్ నేతలపై మాత్రం సిట్‌లు, కమిషన్లు వేస్తారని, కాంగ్రెస్ నేతల విషయంలో ఎందుకు నిబంధనలు మారతాయని హరీశ్‌రావు మండిపడ్డారు. జర్నలిస్టుల కేసులో సిట్ ఏర్పాటు సీఎం రేవంత్ రెడ్డికి తెలియదని చెబుతున్నారని, అదే నిజమైతే ఆయన ముఖ్యమంత్రిగా పూర్తిగా విఫలమైనట్టే అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర పరిపాలన బాధ్యత వహించే సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్టాన్ని రాజకీయాల కోసం వాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీశ్‌రావు హెచ్చరించారు.



# ప్రశాంత్ కిశోర్, కవిత చేతుల్లో బీఆర్ఎస్ గుట్టు!..

**మొదటిపేజీ తరువాయి**

చూపిన కవిత ఇక కేసీఆర్ తోనే నేరుగా ఢీ అంటే ఢీ అనేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్న కవిత పీకేతో చర్చలు జరిపారనే వార్తలు ఆసక్తిని రేపుతున్నాయి. ఈ పరిణామం బీఆర్ఎస్ ను మరింత చిక్కుల్లోకి నెట్టబోతోందా? అనే సందేహాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. నిజానికి ప్రశాంత్ కిశోర్ గతంలో బీఆర్ఎస్‌కు వ్యూహకర్తగా పనిచేశారు. అందువల్ల బీఆర్ఎస్ పార్టీ బలాబలాలు ఏంటో ఆయనకు బాగా తెలుసు. ఇక కవిత టార్గెట్ బీఆర్ఎస్ కావడంతో కేసీఆర్ ను దగ్గరినుండి చూసిన వ్యక్తిగా అధినేత వ్యూహాలు, పార్టీ బలహీనతలు ఆమెకు తెలుసు అనే చర్చ జరుగుతోంది.

**కేసీఆర్‌కు మరింత ఛాలెంజ్ తప్పదా? :**

జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో పీకే, కవిత కాంబినేషన్‌లో పొలిటిక్ స్ట్రాటజీ రూపుదిద్దుకుంటే అది బీఆర్ఎస్‌కు ఏ మేరకు మైనస్ కాబోతోంది అనేది రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు కవిత తన వ్యాఖ్యలతో తీవ్ర స్థాయిలో డ్యామేజ్ చేస్తున్నా బీఆర్ఎస్ అగ్రనాయకత్వం కనీసం స్పందించడం లేదు. ఒకరిద్దరు నాయకులు అగ్రెసివ్‌గా కౌంటర్లు ఇచ్చినా అది కూడా తాత్కాలికంగానే ఉంటున్నాయి. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక బీఆర్ఎస్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌ను బొందపెట్టడమే తన లక్ష్యం అని పదే పదే చెబుతున్నారు. ఈ క్రమంలో టీడీపీ శ్రేణుల మద్దతును సైతం ఆయన కోరడం సంచలనం రేపుతోంది. ఇటువంటి పరిణామాల మధ్య గతంలో బీఆర్ఎస్‌తో పని చేసిన పీకే, టీడీపీకి వ్యూహకర్తగా ఉన్న రాబిన్ శర్మలతో కవిత ఎలాంటి వ్యూహరచన చేస్తున్నారు? ఈ పరిణామాలతో గులాబీ బాస్ కేసీఆర్‌కు మరింత చాలెంజ్ తప్పదా అనేది తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది.

# 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన...

**మొదటిపేజీ తరువాయి**

ఒక చారిత్రక నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో భాగంగా, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రదర్శన జరగనుంది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,500 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొననుండగా, దీనికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు. ఈ అరుదైన అవకాశంపై కీరవాణి కూడా స్పందించారు. "వందేమాతరం! చరిత్రాత్మక గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు సంగీతం సమకూర్చే గౌరవం నాకు దక్కింది. ఇది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలి" అని ఆయన తన సోషల్ మీడియాలో తెలిపారు. ఈ అపురూప ఘట్టం కోసం దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# మేడారంలో ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా ప్రత్యేక శిలాఫలకాలు

**మొదటిపేజీ తరువాయి**

జీవన విధానం , వారి సంస్కృతి ఉట్టిపడేలా అత్యంత ప్రత్యేకంగా వీటిని రూపొందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ శిలాఫలకాలను ప్రారంభించారు. ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల శైలిని ప్రతిబింబించేలా, రాయిని సహజంగా ఉంచి దానిపైనే వివరాలను చెక్కడం ఈ శిలాఫలకాల ప్రధాన ప్రత్యేకత.




ఈ శిలాఫలకాల చుట్టూ గిరిజన మహిళల రూపరేఖలు కలిగిన శిల్పాలను, అలాగే వారి సంప్రదాయంలో కీలకమైన డప్పు వాయిద్య కళాకారుల ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఆదివాసీల జీవన విధానంలో కొమ్ముబూరలు, డప్పు వాయిద్యాలు , గిరిజన నృత్యాలకు ఉన్న ప్రాముఖ్యతను ఈ శిల్పాలు చాటిచెబుతున్నాయి. కేవలం పనుల వివరాలకే పరిమితం కాకుండా, గుడి చరిత్రను , గిరిజన సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించేలా వీటిని తీర్చిదిద్దారు. అటవీ శాఖ అధికారులు, ఐఏఎస్ అధికారులు , దేవాదాయ శాఖకు సంబంధించిన ముఖ్య కార్యదర్శుల నుండి కింది స్థాయి అధికారుల వరకు, ఈ అభివృద్ధి పనుల్లో భాగస్వాములైన అందరి పేర్లు చిరకాలం నిలిచిపోయేలా గ్రానైట్ రాళ్లపై చెక్కించారు. మేడారానికి వచ్చే భక్తులకు గిరిజన సంస్కృతిని పరిచయం చేస్తూ, ఈ శిలాఫలకాలు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.



# వ్యవసాయ మోటర్లకు సోలార్ పవర్..!

- **ఇంటికే విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే సోలార్ ప్రాజెక్ట్**
- **సోలార్ ద్వారా విద్యుత్ అమ్మకం.. కుటుంబాలకు వార్షిక ఆదాయం**
- **వ్యవసాయ మోటర్లకు సోలార్ పవర్‌తో రైతులకు డబుల్ లాభం**
- **గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహంతో పర్యావరణానికి కూడా మేలు**

**హైదరాబాద్, (జనోదయ):**
ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా తెలంగాణ రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని, ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం.
ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

## నీటి సరఫరా సమస్య పరిష్కారం: కాలనీ వాసుల కృతజ్ఞతలు

**వలిగొండ,జనవరి 19(జనోదయ):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూర్ గ్రామంలోని బద్దం రామకృష్ణ రెడ్డి కాలనీలో నెలకొన్న నీటి సరఫరా సమస్యను గ్రామ ఉపసర్పంచ్ గొడ్డటి సత్యం యాదవ్ తన సొంత ఖర్చులతో జెసీబీతో వాటర్ పైపు లైన్ కు గేట్ వాల్ వేసి పరిష్కరించారు. ఈ చర్యతో కాలనీ వాసులు సర్పంచ్ సుక్క ముత్యాలు, ఉపసర్పంచ్ గొడ్డటి సత్యం యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. గత కొంతకాలంగా నీటి సరఫరా సమస్యతో ఇబ్బందులు పడు



తున్న కాలనీ వాసులకు ఈ పరిష్కారం ఊరటనిచ్చింది.

# కొండాపూర్ వడ్డెర సంఘం గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక.

- **అధ్యక్షులుగా అల్లేపు కొమురయ్య.**

**చిగురుమామిడి,జనవరి 19,(జనోదయ):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో తెలంగాణ వడ్డెర జన చైతన్య సంక్షేమ సంఘం గ్రామ శాఖ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా అల్లేపు కొమురయ్య,ఉపాధ్యక్షులుగా పల్లపు సుధాకర్,కోశాధికారిగా బత్తుల కళ్యాణ్,సెక్రటరీగా బత్తుల అజయ్,ప్రచార కార్యదర్శిలుగా బోదాసు రవి,కుంచపు సంపత్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బత్తుల రాజయ్య,వల్లపు సమ్మయ్య,బత్తుల రమేష్,మల్లేష్, చెన్నయ్య రాజు,పవన్,చిన్న మల్లయ్య,నాగరాజు,మహేష్, మల్లేష్,రాజయ్య,ఎల్లయ్య, కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.



# 'ఇంకెంతమంది మంత్రులను బతిమిలాడాలి'?

**మొదటిపేజీ తరువాయి**
ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ**
సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ అని పేర్కొన్న కేటీఆర్, అక్కడ 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. "సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. సిరిసిల్లకు మెగా క్లస్టర్ రాకపోవడానికి కారణం మెరిట్ లేకపోవడం కాదు, కేంద్రానికి తెలంగాణపై ఉన్న కక్షే అని విమర్శించారు.

**పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు మరియు రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు.

**నినాదాలకే పరిమితమైన బీజేపీ ప్రభుత్వం**
ఒకవైపు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, దేశంలోనే అత్యంత సామర్థ్యం కలిగిన సిరిసిల్ల వంటి వస్త్ర పరిశ్రమ కేంద్రానికి మద్దతు ఇవ్వకపోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం కేవలం నినాదాలకే పరిమితం అయిందన్నారు. కేంద్రం చేస్తున్న ఈ జాప్యం వల్ల సిరిసిల్లా నేతన్నలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రుల వైఫల్యం**
సమాఖ్య ప్రజాస్వామ్యంలో అభివృద్ధి అనేది రాజకీయ ప్రయోజనాల అధారంగానో లేక తాము అధికారంలో ఉన్న ఎంపిక చేసిన రాష్ట్రాలకే పరిమితం కాకూడదన్నారు. కేవలం తాము రాష్ట్రంలో అధికారంలో లేమనే కారణంతో తెలంగాణను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తు



న్నారనే భావన ప్రజల్లో బలంగా ఉందన్నారు. తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా.. సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. బీజేపీ నాయకులు కేవలం ఓట్ల కోసమే తెలంగాణను వాడుకుంటున్నారు తప్ప, నిధుల సాధనలో చేతులెత్తేశారని కేటీఆర్ విమర్శించారు.

**ముగింపు పలకాలని డిమాండ్**
వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల 'మెగా పవర్ లూమ్ క్లస్టర్'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా, సహకార సమాఖ్య స్ఫూర్తితో తెలంగాణ నేతన్నల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మీరు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రికి తాను పంపిన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రం జాప్యం పెరిగే కొద్దీ నేతన్నలలో ఆవేదన ఆగ్రహంగా మారుతుందని, తక్షణమే కేంద్ర మంత్రి వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని కేటీఆర్ తన లేఖలో కోరారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
## :ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**బూర్గంపాడు,జనవరి 19(జనోదయ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ రైతులకు సాగు ఖర్చు తగ్గించి, దిగుబడిని పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ట్రాక్టర్లు, స్ప్రేయర్లు మరియు ఇతర ఆధునిక వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు అందజేశారు.
ఎమ్మెల్యే ప్రసంగంలోని ముఖ్యాంశాలు:
ఆధునిక సాగు దిశగా అడుగులు: సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.
ప్రభుత్వ అండ: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు సబ్సిడీ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.
కూలీల కొరతకు పరిష్కారం: ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న కూలీల కొరతను అధిగమించేందుకు ఈ యాంత్రిక పరికరాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. సబ్సిడీపై పరికరాలు అందుకున్న రైతులు ఎమ్మెల్యేకు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సంప్రదాయ నృత్య పోటీల్లో క్రితిష రెడ్డి ప్రతిభ

**నాగారం,జనవరి 19(జనోదయ):**
రవీంద్రభారతిలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మనుమరాలు క్రితిష రెడ్డి తన ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. సంప్రదాయ నృత్యానికి తగ్గ అభినయం, లయబద్ధమైన హావభావాలతో ఆమె చేసిన ప్రదర్శనకు విశేష ప్రశంసలు లభించాయి. చిన్న వయసులోనే నృత్యంపై ఆసక్తి పెంచుకుని నిరంతర సాధనతో ప్రతిభను చాటుకుందని కళాభిమానులు అభినందించారు.









# కరీంనగర్ కలెక్టరేట్ ప్రజావాణి

**కరీంనగర్,జనవరి 19 (జనోదయ):**
సోమవారం రోజున సీఎం కప్ ను పురస్కరించుకొని అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తనజీ వాకడే , అధ్యక్షతన కలెక్టర్ , కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సీఎం కప్ పోటీలను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సీఈవో పవన్ కుమార్,జిల్లా యువజన,క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఎస్జిఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్,అన్ని మండలాల ఎంపీడీవో లు,ఎంఈఓ లు, ఎస్ జి ఎఫ్ సెక్రటరీలు, పిడి లు కోచ్ లు పాల్గొన్నారు అని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి తెలియజేశాడు.



# సీనియర్ జర్నలిస్టు,కవి మోటూరి నారాయణరావుకు కర్ణాటక, తెలుగు రైటర్స్ ఫెడరేషన్ లిటరరీ అవార్డు

**శేరిలింగంపల్లి,జనవరి 19(జనోదయ):**
శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు,తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి,సీనియర్ జర్నలిస్టు మోటూరి నారాయణరావును కర్ణాటక కు చెందిన సంక్రాంతి లిటరరీ అవార్డ్ వరించింది. కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెంగళూరు లోని ఇండో ఏషియన్ అకాడమీ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి లిటరరీ అవార్డ్స్ 2026 కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా దక్షిణాది భాషా పండితులు,కవులు,రచయితలు హాజరైన మల్టీ లింగ్వల్ పోయిట్ మీట్ కు కవి మోటూరి నారాయణరావు హాజరయ్యారు.. KTRF అధ్యక్షులు మాల్యాద్రి నిర్వాహణా సారధ్యంలో బహుభాషా కవి సమ్మేళనం నిర్వహించారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,అస్సాం, కర్ణాటక,కేరళ వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవుల సమక్షంలో. మోటూరి నారాయణరావు లిటరరీ అవార్డ్ 2026ను అందుకున్నారు. ఈ సందర్భంగా కవి, సీనియర్ జర్నలిస్టు మోటూరి నారాయణరావును మాట్లాడుతూ.. అజంతా భాషగా అలరారే అందమైన తెలుగు భాష ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాతృభాష అస్థిత్వాన్ని కోల్పోతే తెలుగు ఉనికి ప్రశ్నార్థకమవుతుందని వాపోయారు. పరభాషా వ్యామోహంలో పడి అమ్మ భాషను విడనాడటం మంచిది కాదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. తెలుగు భాషాభిమానులను ఒక వేదికపైకి తీసుకువచ్చి సాహిత్యాభ్యున్నతికి కృషి చేస్తున్న కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ సేవలను కొనియాడారు. సంక్రాంతి లిటరరీ అవార్డ్ అందించిన కార్య నిర్వాహక బృందానికి తెలుగు వెలుగు సాహిత్య వేదిక తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్సిఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజారెడ్డి

**జనోదయ,మందమర్రి ,జనవరి 19:**

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుగా మంద నరసింహ రావు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల రాజారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజులుగా పట్టణంలో జరిగిన 17వ రాష్ట్ర మహాసభ ల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా భూపాల్, కోశాధికారిగా సాయిరెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా అల్లి రాజేందర్, ఆఫీస్ బేరర్లుగా సాంబారు వెంకట స్వామి, లింగాల సత్యనారా యణ, కమిటీ సభ్యులుగా బద్రి ఆదర్శ్, పసునూటి శ్రీకాంత్, నాగవెల్లి శ్రీధర్, ధన్నెట్టి సురేష్ లతో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి ఆఫీస్ బేరర్లుగా ఇద్దరికి కమిటీలో స్థానం కల్పించారు. యూనియన్ లో యువ కార్మికుల చేరికలతో యూనియన్ మరింత పటిష్టం అవుతుండడంతో యువ కార్మికులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దేలా వారికి పెద్ద పీట వేసి రాష్ట్ర కమిటీలో అధిక ప్రాధాన్యం కల్పించారు.


ఎస్సీ ఈ యు రాష్ట్ర అధ్యక్షుడు నరసింహారావు


ఎస్సీ ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి


ఎస్సీఈయూ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్


కోశాధికారి సాయి రెడ్డి

# మహిళా సంఘాలకు రూ 1,26,13 645 చెక్కు అందజేత

**జనోదయ మందమర్రి జనవరి 19:**

బెల్లంపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో నడుస్తున్న మెప్మా ద్వారా పట్టణంలోని1,26,13 413 మహిళా సంఘాలకు 2023,2024,2025 సంవత్సరానికి గాను రూ 1,26,13 645 (కోటి 26 లక్షల 13 వేల 645) రుణాలు మంజూరయ్యాయి. ఈ రుణాన్ని సోమవారం మహిళా సంఘాల సభ్యులకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ చెక్కు రూపంలో అందజేశారు. రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మహిళా సంఘాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, టీఎంసీ దుర్గయ్య, సి ఓ కిషోర్, సమాఖ్య అధ్యక్షురాళ్ళు, ఆర్ పి లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగించాలి

**మంచిర్యాల జనవరి 19 జానోదయ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పరిపాలన సాగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లా లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తూ పంచాయత వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు,అధికారాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు - అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ తయారీ, ఖాతాల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, డిజిటల్ సర్వీసులు, ప్రజాసేవలో పారదర్శకత, బాధ్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం, స్వచ్ఛ భారత్, హరిత హారం, పరిశుభ్రత







కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలు - వినతులు, ఫిర్యాదుల పరిష్కారం, గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు శిక్షణ తోడ్పడుతుందని, సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్ లు నిర్ణీత తేదీ, సమయం, స్థలం లో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, చెన్నూర్, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపురావు, అనిల్, శ్రీనివాస్, పి. వెంకటేష్, మహేష్, పంచాయితీ కార్యదర్శులు, డి. పి. ఎం. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాళ్లపల్లి రమేష్ గౌడ్ నియామకం

**మంచిర్యాల జనవరి 19 జానోదయ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ABJPF) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ కీలక నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది.

గత కొన్నేళ్లుగా జర్నలిజం రంగంలో రమేష్ గౌడ్ అందిస్తున్న సేవలను, జర్నలిస్టుల సమస్యలపై ఆయనకున్న అవగాహనను గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ బాధ్యతలను అప్పగించింది. జర్నలిస్టుల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా రమేష్ గౌడ్ పేర్కొన్నారు.




తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు, మీడియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ చైర్మన్, ఇసంపెల్లి వేణు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగిసుధాకర్, అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొడక్షన్స్ ఫోర్స్ రాష్ట్ర చైర్మన్ చుంచు కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్కాల సమ్మయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ సింగ్ .

మరియు తోటి జర్నలిస్ట్ మిత్రులకు రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ గౌడ్ నియామకం పట్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట

**జనోదయ మందమర్రి జనవరి 19**

**ఎస్సీఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి**



సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ఉద్యమ బాట చేపడతామని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి స్పష్టం చేశారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులు లేక సంస్థ మనుగడ ప్రమాదకర పరిస్థితిలో ఉందని సంస్థపై ప్రభుత్వ అజమాయిషి పెరగడం, కార్మిక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. నూతన బొగ్గు గనుల కోసం, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం, మారు పేర్లు మార్పు, సొంతింటి కళ సాకారం, అలవెన్స్ లపై ఐటి మాఫీ, మెడికల్ బోర్డు పునరుద్ధరణ, ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను ఇప్పించడం వంటి ప్రధాన సమస్యలను మహాసభల్లో చర్చించి తీర్మానించడం జరిగిందని తీర్మానాల మేరకు త్వరలో కార్మికులు, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యమ బాట చేపట్టడం జరుగు తుందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక చట్టాల మార్పును వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు ఐక్యంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్రానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమం, ఢిల్లీ రైతు ఉద్యమం, తరహాలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బొగ్గు గని కార్మికులు ఉద్యమించి కేంద్రానికి గట్టిగా బుద్ధి చెప్పడం ద్వారానే లేబర్ కోడ్ లు అమలు నిలిపివేయడం జరుగుతుందన్నారు. సింగరేణి లో సిఐటియు అనుబంధ ఎస్సీఈయులో యువ కార్మికుల చేరికలతో బలోపేతం అవుతుందని, త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణిలో విజయ బావుటా ఎగురవేస్తా మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్,బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకట స్వామి, ఉపాధ్యక్షులు సత్య నారాయణ, శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, నాయకులు శ్రీధర్, చైతన్య రెడ్డి, సంజీవ్ లు పాల్గొన్నారు.

# మహిళా స్వశక్తి సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**జగిత్యాలలో ఇందిర మహిళ శక్తి సంబరాలు – వడ్డీలేని రుణాల పంపిణీ**

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, జనవరి 19 :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిర మహిళ శక్తి సంబరాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరై మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళా స్వశక్తి సంఘాలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# మరో కొత్త "మేడారం" ఆవిష్కరణ సమ్మక్క ,సారలమ్మ గద్దెలు, ఆలయంలకు కొత్త రూపు


- పునః ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.
- అనంతరం కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు.
- మనవడితో కలిసి నిలువెత్తు బంగారం సమర్పణ.
- మొదటగా మొక్కులు చెల్లించిన మహిళలు.

ఈనెల 28 నుండి 31 వరకు మహా జాతర.









**జనోదయ, మేడారం, జనవరి 19:**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో గల మేడారం మరో కొత్త రూపాన్ని సంతరించుకుంది. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, అధికార యంత్రాంగం మేడారానికి కొత్త రూపాన్ని తీసుకువచ్చేందుకు అహర్నిశలు కష్టపడి ముఖ్యమంత్రి చేతుల మీదుగా సోమవారం ఉదయం ఆవిష్కరింప చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి ఆదివారం సాయంత్రం మేడారంలో క్యాబినెట్ సమావేశం నిర్వహించిన అనంతరం మేడారంలోనే రాత్రి బస చేశారు. సోమవారం ఉదయం నూతనంగా పునర్నిర్మించిన శ్రీ సమ్మక్క, సారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం పునః ప్రారంభించారు. అనంతరం కుటుంబంతో కలిసి వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో సీఎం పైలాన్ ను ఆవిష్కరించారు. అంతకుముందు మేడారం గద్దెల ప్రాంగణం వద్దకు కుటుంబ సమేతంగా చేరుకున్న సీఎంకు ఆదివాసీ సంప్రదాయ డప్పు వాయిద్యాలతో కళాకారులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మొదటగా మహిళలకు మాత్రమే తల్లుల దర్శనాలను చేయించారు.

## కొత్తరూపాన్నిసంతరించుకున్నమేడారం...

గతంలో సమ్మక్క, సారలమ్మ గద్దెలు ఆలయ ప్రాంగణంలో ఒకవైపు ఉండేవి. పగిడిద్ద రాజు, గోవిందరాజుల గద్దెలు మరోవైపు ఉండేవి. కానీ ఇప్పుడు పునర్నిర్మాణంలో భాగంగా ఒకే వరుసలో నిర్మించారు. దీనితో వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ లోపలికి రావడానికి 4 ద్వారాలు ఏర్పాటు చేశారు. గతంలో 2500 మంది భక్తులు మాత్రమే మొక్కులు చెల్లించుకునేందుకు స్థలం ఉండేది. కానీ ఇప్పుడు 8 నుండి 9 వేల మంది భక్తులు ఒకే సమయంలో మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేశారు.



రాతి స్తంభాల మధ్యలో వెదురుబొంగుల రూపంలో ఉన్న వనదేవతలను యధావిధిగా ఉంచి, వాటి చుట్టూ వృత్తాకారంలో గ్రానైట్ తో గద్దెలను నిర్మించారు. ఒక్కో గద్దె చుట్టూ 8 గ్రానైట్ స్తంభాలను ఏర్పాటు చేసి, వాటిపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, చరిత్రను కళ్లకు కట్టేలా కళాకృతులను ఏర్పాటు చేశారు. ఇదే కాకుండా ఆలయ ప్రాంగణం చుట్టూ 46 అడుగుల వెడల్పుతో 3 స్వాగత తోరణాలు, 30 అడుగుల వెడల్పుతో 5, 50 అడుగుల వెడల్పుతో 1 ప్రధాన స్వాగత తోరణం తో పాటు మొత్తం 9 స్వాగత తోరణాలను నిర్మించారు. అంతేకాకుండా 930 ఏళ్ల నాటి కోయ తాళపత్ర గ్రంధాల ఆధారంగా సమ్మక్క, సారలమ్మలతోపాటు ఆదివాసి గొట్టు గోత్రాలను శిల్పాలపై బొమ్మలుగా చెక్కారు. భక్తులు వాటిని చూసి సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు.

## ఈనెల 28 నుండి 31 వరకు మహా జాతర...

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తు తరాలకు మేడారం చరిత్ర, ఆదివాసీల జీవన విధానాన్ని చాటి చెప్పేలా రూ.101 కోట్లతో చేపట్టిన గద్దెల ప్రాంగణం పునర్నిర్మాణ పనులు పూర్తయి జాతరకు సిద్ధమయ్యాయి. ఈనెల 28వ తేదీ నుంచి 31 వరకు మహా జాతర జరగనుంది. ఈసారి జాతరకు గతంలో కంటే భక్తులు సుమారు 2 నుండి 3 కోట్ల వరకు రావచ్చని ప్రభుత్వం, పూజారుల సంఘం తెలియజేస్తున్నారు. అందుకు తగినట్లుగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలను సమకూరుస్తున్నారు.

## కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క...

సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన రెండు రోజుల ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు అంటూ మంత్రి సీతక్క సోమవారం మేడారంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తల్లుల కీర్తిని ప్రపంచానికి చాటేలా కవరేజ్ చేసిన మీడియా సోదరులందరికీ కూడా మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక ఘట్టం ముగిసిందని, బుధవారం "మండ మెలిగే" పండుగను కూడా విజయవంతం చేయాలని కోరారు.





# రోడ్డు భద్రతే లక్ష్యం- - -

- గోదావరిఖనిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం
- ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలకు చెక్ – ఎస్ఐ అనూష

**జనోదయ,గోదావరిఖని జనవరి 19:**

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న 'అరైవ్-అలైవ్ క్యాంపెయినింగ్-2026'లో భాగంగా గోదావరిఖని పట్టణంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని జీఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద పట్టణ ఎస్ఐ అనూష వాహనదారులకు నిబంధనలపై స్పష్టమైన సందేశం ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎస్ఐ అనూష మాట్లాడుతూ, రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడి బాధ్యత అని స్పష్టం చేశారు. తప్పు పార్కింగ్, అతి వేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇవి నివారించాలంటే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిందేనని సూచించారు.

హెల్మెట్, సీటు బెల్టు వినియోగం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడపడం చట్ట రీత్యా నేరమని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన నమోదు పత్రం, బీమా పత్రాలు ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు పక్కన తప్పుగా పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలుగుతుందని చెప్పారు.

ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు వెనక నుంచి వచ్చే వాహనాలను గమనించకుండా అకస్మాత్తుగా మలుపులు తిప్పడం, ఒక్కసారిగా బ్రేకులు వేయడం ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం సహించం– తాటిపర్తి జీవన్ రెడ్డి

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, జనవరి 19:**

జగిత్యాల పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, మిత్రుల కలయిక సమావేశం అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

ప్రజా పాలన, సంక్షేమ పథకాలకు మద్దతు ఇస్తే స్వాగతిస్తామని, అయితే పార్టీ టికెట్లు, అంతర్గత విషయాలపై మాట్లాడే హక్కు ఇతరులకు లేదన్నారు. పదేళ్లుగా పార్టీ జెండా మోసిన కార్యకర్తలకే గుర్తింపు ఇవ్వాలని స్పష్టం చేశారు.

యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యేనే కారణమని ఆరోపించారు. తాను కలెక్టర్‌కు లేఖ రాయగా ఎమ్మెల్యే అడ్డుపడటంతో పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. 2017లో టౌన్ ప్లానింగ్ శాఖ ప్రజాభిప్రాయం సేకరించినా అమలు చేయలేదన్నారు.

సింగిల్ టెండర్లతో పనులు చేయడం, పారదర్శకత లేకపోవడం అభివృద్ధా అని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించకుండా ఎన్నికల ముందు లబ్ధిదారులను ఎంపిక చేశారని విమర్శించారు.

తన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జగిత్యాలలో బస్ డిపో, విద్యుత్ సబ్ స్టేషన్, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల, ఐటీఐ, నాక్ శిక్షణ కేంద్రం, మామిడి మార్కెట్ వంటి అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. 200 ఎకరాల భూమి సేకరించి 4,000 మంది నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేశామన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే జగిత్యాల కోసం రూ.30 కోట్ల నిధులు తీసుకువచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ప్రజల్లో సానుకూల స్పందన ఉందని, జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ 50 స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హార్ధిక సహాయంతో వెలుగులు నింపిన బాలపల్లి రవీందర్ రెడ్డి

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 20:**

సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేయడం నిజమైన మానవత్వానికి నిదర్శనం. అలాంటి గొప్ప మనసును మరోసారి చాటుకున్నారు బాలపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవాభిమాని బాలపల్లి రవీందర్ రెడ్డి. బాలపెల్లి గ్రామానికి చెందిన పలాజీ గంగచారి ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయంగా ఆయన **రూ. 10,000/**లను హార్ధికంగా అందించి అందరి మనసులు గెలుచుకున్నారు. పలాజీ గంగచారి కుటుంబం ఎన్నో ఏళ్లుగా సరైన నివాస సౌకర్యం లేక ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న రవీందర్ రెడ్డి ఎలాంటి ప్రచారం ఆశించకుండా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ హస్తం అందించారు. ఆయన చేసిన ఈ సేవ గ్రామస్థులలో ప్రశంసలు అందుకుంది. "ఇంటి నిర్మాణం అనేది ప్రతి కుటుంబానికి కల. ఆ కల నెరవేరేందుకు చిన్న సహాయం అయినా చేయగలిగితే అదే నా సంతోషం" అని రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సహాయం వల్ల గంగచారి కుటుంబానికి కొత్త ఆశ, ధైర్యం కలిగింది. తమ ఇంటి నిర్మాణానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని, ఇలాంటి సమయంలో సహాయం చేసిన రవీందర్ రెడ్డి వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని పెద్దలు, యువత కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. స్వార్థం లేని సేవా భావంతో ముందుకు సాగే వ్యక్తులు సమాజానికి నిజమైన మార్గదర్శకులు. బాలపల్లి రవీందర్ రెడ్డి హార్ధిక సహాయం మానవత్వానికి ప్రతీకగా నిలిచి, ఇతరులను కూడా సేవా మార్గంలో నడిచేలా ప్రేరేపిస్తోంది. ఇలాంటి దాతల వల్లే సమాజంలో ఐక్యత, సహానుభూతి పెరుగుతాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



# మున్సిపల్ పోరు..

## జీవన్ వర్సెస్ సంజయ్!

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 20:**




జగిత్యాల మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తారాస్థాయికి చేరింది. సీనియర్ నేత జీవన్ రెడ్డి, మరో కీలక నేత సంజయ్ మధ్య ఆధిపత్య పోరు ఇప్పుడు బహిరంగంగా మారింది. ఈ ఇద్దరి మధ్య నడుస్తున్న రాజకీయ యుద్ధం పార్టీ శ్రేణుల్లో గందరగోళాన్ని సృష్టిస్తుండగా, ఎన్నికల్లో బరిలో దిగాలని భావిస్తున్న ఆశావహ అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిత్వానికి కీలకమైన బీఫారం ఎవరి చేతుల్లో నుంచి వస్తుందన్నదే ప్రస్తుతం ప్రధాన ప్రశ్నగా మారింది. జీవన్ రెడ్డి వర్గం తమ మాటే ఫైనల్ అవుతుందన్న ధీమాతో ముందుకెళ్తుండగా, సంజయ్ వర్గం కూడా తగ్గకుండా తమ అనుచరులకు హామీలు ఇస్తోంది. దీంతో ఒక్కో డివిజన్‌లో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది కాంగ్రెస్ ఆశావహులు ప్రచారానికి సిద్ధమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 డివిజన్లు ఉండగా, ఇప్పటికే చాలా డివిజన్లలో టికెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉంది. అయితే పార్టీ రెండు వర్గాలుగా చీలిపోవడంతో ఏ డివిజన్ అభ్యర్థిని ఎవరు ఖరారు చేస్తారో తెలియక స్థానిక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కొందరు నేతలు రెండు వర్గాల మధ్య సమతూకం పాటిస్తూ జాగ్రత్తగా వ్యవహరిస్తుండగా, మరికొందరు అధిష్ఠానం చివరి నిమిషంలో జోక్యం చేసుకుంటుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఈ అంతర్గత కలహాలు పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని తగ్గిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఐక్యతగా ముందుకు సాగాల్సిన కాంగ్రెస్, వర్గపోరుతో బలహీనపడుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీలు ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు ప్రారంభించాయన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.


రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ వర్గపోరు ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముంది. ముఖ్యంగా టికెట్ల పంపిణీ సమయంలో తిరుగుబాటు అభ్యర్థులు, స్వతంత్రులు బరిలోకి దిగే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఇది ఓట్ల చీలికకు దారి తీసి, పార్టీ విజయావకాశాలను దెబ్బతీయవచ్చని హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం వెంటనే జోక్యం చేసుకుని, జగిత్యాల మున్సిపల్ ఎన్నికలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని స్థానిక నేతలు కోరుతున్నారు. వర్గాలకు అతీతంగా గెలుపు అవకాశాలు, ప్రజాభిమానాన్ని ఆధారంగా చేసుకుని టికెట్లు కేటాయిస్తేనే పార్టీకి మేలు జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లేకపోతే జీవన్ రెడ్డి-సంజయ్ మధ్య కొనసాగుతున్న ఈ వార్, కాంగ్రెస్‌కు జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద సవాలుగా మారే అవకాశం కనిపిస్తోంది.

# షి టీమ్

## డెకాయ్ ఆపరేషన్

**మంచిర్యాల జానోదయ జనవరి 19 :**



మంచిర్యాల పట్టణం లోని రాముని చెరువు పార్క్ వద్ద వెకిలి చేష్టలు చేస్తున్న ఇద్దరు ఆకతాయిలను పట్టుకున్నా మంచిర్యాల జిల్లా షీ టీం మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధి లోని రాముని చెరువు పార్క్ వద్ద వెకిలి చేష్టలు చేస్తున్న ఇద్దరు ఆకతాయిలను మంచిర్యాల షి టీమ్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగింది అని మంచిర్యాల షి టీమ్ ఎస్సై హైమ తెలిపారు ఎవరైన విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, రామగుండం షీ టీం నెంబర్ కి 6303923700, ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చును. ఇట్టి డెకాయ్ ఆపరేషన్ లో ఎస్ ఐ వెంట షీ టీం సిబ్బంది శ్రవణ్, జ్యోతి, దివ్య లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 40 అర్జీలు స్వీకరణ

## – తక్షణ పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 40 అర్జీలను స్వీకరించారు. ఆయా అర్జీలపై సమగ్ర విచారణ జరిపి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్‌తో పాటు జగిత్యాల, కోరుట్ల, మెట్‌పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.






# గంగాధర: జడ్పీ హైస్కూల్‌లో రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

## ఆరైవ్ ఆలైన్-2026లో భాగంగా జడ్పీ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం

**జనోదయ,గంగాధర,జనవరి 19:** గంగాధర మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో "ఆరైవ్ ఆలైన్-2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాల పాటింపు, సురక్షిత ప్రయాణంపై విద్యార్థులకు పోలీసులు విస్తృతంగా వివరించారు.

ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్తులో ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్ఐ వంశీకృష్ణ పేర్కొన్నారు. విద్యార్థులే రేపటి బాధ్యతగల పౌరులని, వారు నేర్చుకున్న అంశాలను సమాజానికి చాటి చెప్పాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని తెలిపారు. వేగ నియంత్రణ పాటించకపోవడమే చాలా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని, నిర్ణీత వేగ పరిమితులను గౌరవిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది ప్రాణహానికే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుందని హెచ్చరించారు.

వాహనాలను ఎలా సురక్షితంగా నడపాలో, రోడ్డుపై నడిచే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన చర్యలు, కుటుంబాలకు కలిగే నష్టం గురించి పోలీసులు స్పష్టంగా వివరించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

విద్యార్థులు తాము తెలుసుకున్న రోడ్డు భద్రతా నియమాలను తమ తల్లిదండ్రులు, బంధువులు, పరిచయస్తులకు కూడా తెలియజేయాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై బాధ్యతా భావం పెరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. రోడ్డు భద్రతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.





# గ్రామ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా పని చేయండి

## నూతన సర్పంచులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

**జనోదయ – మానకొండూరు, జనవరి 19:** మానకొండూరు : గ్రామాల అభివృద్ధే ఏకైక లక్ష్యంగా సర్పంచులు పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం బెజ్జంకి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో కె.ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన సర్పంచులకు శాలువాలు కప్పి సత్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సర్పంచులు రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు.రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేసి గ్రామాల అభివృద్ధి కోసం వార్డు సభ్యులతో కలిసి మెలిసి పని చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని, మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. సర్పంచులకు సంపాదన కాకుండా ప్రజల మెప్పు పొందడటం ముఖ్యం కావాలన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా పేరు నిలిచిపోయే విధంగా మంచి పనులు చేయాలని ఎమ్మెల్యే ఉద్బోధించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు సర్పంచులు తోడ్పడాలని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగానే గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కళ్యాణం శ్రీకాంత్, మండల పంచాయతీ అధికారి మంజుల, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ సౌజన్య తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.

# నగునూరు: జాతీయ ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై నిరసన

**జనోదయ – కరీంనగర్, జనవరి 19:** నగునూరు గ్రామానికి సంబంధించిన జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల దుర్వినియోగానికి పాల్పడిన మాజీ కార్పొరేటర్‌తో పాటు, అందుకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దుర్వినియోగమైన నిధులను వెంటనే రికవరీ చేసి, వాటిని గ్రామాభివృద్ధికి కేటాయించాలని నాయకులు కోరారు.

మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు సాయిల్ల రాజు నేతృత్వంలో నగునూరు గ్రామ సభ వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ నిధులు పేదల ఉపాధి కోసం కేటాయించబడినవని, వాటిని స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం దుర్మార్గమని విమర్శించారు. బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.




ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కొత్త కొండ కొమరయ్య, మండల సెక్రెటరీ తాండ లక్ష్మణ్, గజ్జల మహేష్, ఎండి షఫీ, కృష్ణారెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉరివేసుకుని వివాహిత మృతి

**జనోదయ – వేములవాడ, జనవరి 16:** అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపానికి గురై వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మార్కెట్ ఏరియా మొదటి జోన్ కు చెందిన సబ్బని విజయలక్ష్మి (53) సోమవారం తెలవారు జామున తన నివాసం లోని బాత్‌రూమ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలు మరణించిన గత పది సం,, గా పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించారు.ఏడు నెలల క్రితం హైదరాబాద్ లోని ఆసుపత్రిలో పక్షవాతానికి సంబంధించిన బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. అనంతరం తలెత్తిన ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె మానసిక వేదనకు గురయ్యారు. అనారోగ్య రీత్యా ఆమె తన ఉపాధ్యాయ వృత్తికి కూడా స్వస్తి పలికారు.

ఆరోగ్య కారణాలతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు న్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు మృతురాలు భర్త సబ్బని శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఈనెల 21న బుగ్గ హుండీ లెక్కింపు

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 19:** శ్రీ బుగ్గ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం లో ఈనెల 21న ఉదయం 11 గంటలకు భక్తులు వేసిన కానుకలకు సంబంధించి హుండీలను లెక్కించనున్నట్లు ఎండోమెంట్ అధికారి జి. బాపిరెడ్డి తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యుల సమక్షంలో కుండీలను లెక్కించనున్నట్లు ఆయన చెప్పారు. అదే రోజు జాతర దుకాణాల వేలం ఫిబ్రవరి 15 మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసే దుకాణాల కు కూడా ఈ నెల 21న మధ్యాహ్నం 12 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్ అధికారి జి బాపిరెడ్డి చెప్పారు. టెంకాయల విక్రయం హక్కు, ప్రసాదం విక్రయం హక్కు, తై బజార్ నిర్వహణ హక్కు, వాహనాల పార్కింగ్ నిర్వహణ హక్కు పొందెందుకు వ్యాపారస్తులు ఈ వేలం పాటల్లో పాల్గొనాలని కోరారు. వ్యాపారులు లైసెన్స్ హక్కులు ఉండేందుకు నిర్వహించే వేలం పాటల్లో పాల్గొనే వారు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, చిరునామా ధ్రువీకరణ పత్రం (ఆధార్ కార్డు, రేషన్ కార్డ్), బ్యాంకు ఎకౌంటు పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను సమర్పించాలని కోరారు. వేలంపాటకు ముందుగా రూ 20 వేల నగదు డిపాజిట్ చేయాలన్నారు. దీంతోపాటు మిగతా 50 శాతం రెండు పోస్ట్ డేటెడ్ చెక్కులను సమర్పించాలని సూచించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలం పాటలు నిర్వహించనున్నట్లు చెప్పారు.



# బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల ధర్నా

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 19:** బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకురాలు అమురాజుల శ్రీదేవి మాట్లాడుతూ పట్టణంలోని 34 వార్డుల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా మారిందని ఆరోపించారు. అడ ప్రాజెక్టు వాటర్ 15 నుండి 20 రోజులకు ఒకసారి వస్తుండడంతో త్రాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించింది. త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చెత్త బండ్లు రాక అనేక వార్డులలో చెత్త పేరుకు పోతుందని ఆరోపించారు. 18 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం తవ్వకాలు జరిపి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. రోడ్లు సరిగా లేకపోవడం వల్ల ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. వార్డుల్లో కుక్కల బెడద, కోతుల బెడద, పందుల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు వెంటనే చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దూది ప్రకాష్ బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ ఎన్నికల కో కన్వీనర్ రాచర్ల సంతోష్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కల్లపల్లి నవీన్, పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్, అలకాటి మహేష్, ఎర్రోజు శ్రీనివాస్, షేక్ గౌస్ బాబా, గర్రెపల్లి రాకేష్ బాబు, రామన్న, సత్తన్న, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు



మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు